నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023

NIZAMABAD

పేజీలు : 12
PAGES




భీమ్‌గల్‌లో దసరా వేడుకలను తిలకిస్తున్న ప్రజలు

# ఘనంగా విజయదశమి

- వైభవంగా శమి పూజలు
- జనం మధ్య పండుగ జరుపుకొన్న ప్రజాప్రతినిధులు, నేతలు

లోపలి పేజీల్లో



రాజంపేట్‌లో రావణ దహనం..



నవీపేటలో అట్టహాసంగా దుర్గామాత శోభాయాత్ర

## జగజ్జననికి జన హారతి

- ముగిసిన దేవీ శరన్నవరాత్రులు
- వైభవోపేతంగా అమ్మవారి శోభాయాత్ర

లోపలి పేజీల్లో

### వలసల జోరు



**బీఆర్ఎస్‌లోకి** వలసలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో 200 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆర్మూర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, జాజాల సురేందర్ సమక్షంలో పలువురు గులాబీ గూటికి చేరారు.

-వివరాలు 8 లో..

## జనం గుండెల నిండా..

# గులాబీ జెండా

- ప్రజల్లోకి దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- అంతటా బ్రహ్మరథం పడుతున్న జనం
- స్వచ్ఛందంగా జై కొడుతున్న ప్రజానీకం
- కాంగ్రెస్, బీజేపీలను పట్టించుకోని వైనం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా ప్రచారం

-వివరాలు 3 లో..

అభ్యర్థులకు వెల్లువెత్తుతున్న ప్రజా మద్దతు

**గులాబీ జెండాకు** దండిగా ప్రజా మద్దతు వెల్లువెత్తుతున్నది. ఊరూరా అపూర్వ స్పందన లభిస్తున్నది. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సంఘాలకు సంఘాలే స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కారుకే మా ఓటు అని బహిరంగంగానే ప్రకటిస్తున్నాయి. కారు జోరుకు కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే కుదేలవ్వగా, ఉమ్మడి జిల్లాలో ఇప్పటికీ సగం మంది అభ్యర్థులను కూడా ప్రకటించలేని దుస్థితిలో ఆ పార్టీలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఎలక్షన్లకు మరో 40 రోజులే మిగిలి ఉన్న తరుణంలోనూ అభ్యర్థులను ఖరారు చేయని ఆ రెండు పార్టీలను జనం దేకడమే లేదు. రెండు నెలల క్రితమే అభ్యర్థులను ప్రకటించిన గులాబీ పార్టీ ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడకి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ అధినాయకత్వాల తీరుతో విసిగిపోతున్న దిగువ శ్రేణి నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండా వైపు చూస్తున్నారు. ఉద్యమ పార్టీకి జైకొడుతున్నారు.

– నిజామాబాద్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



